## 527 యువజనులకు క్రీస్తు ఆహ్వానము

ఓ క్రైస్తవ యువకా – నిజమంతయు గనుమా = నీ బ్రతుకంత మారుటె మేలు – కోరుము జీవమునే ॥ఓ॥

1. పాపపు చీకటి – బ్రతుకేలా – శాపపు భారము నీకేలా = పావన ప్రభుని పాదము జేరిన – జీవము నీకగుగా ॥ఓ॥
2. భయపడి వెనుకకు పరుగిడక – బలమగు వైరిని గెలిచెదవా = బలుడగు ప్రభుని వాక్యము నమ్మిన – గెలుపే నీదగుగా ॥ఓ॥
3. మారిన జీవిత తీరులలో – మానుగ నీ ప్రభుసేవకురా = మహిమ కిరీటం మన ప్రభు సేవలో – ఘనముగ నీకగుగా ॥ఓ॥

*– బొంతా నతానియేలు*

## 528 బాలల ప్రవర్తన

రా –యదుకులకాంభోజి (చాయ : సంతసంబగు క్రిస్మస్) తా–అట

బాలకా నీ వర్తనము గా – పాడుకొని జీవింపరా మేలులుకుఁ బలు కీడు లకునదె – మూలమనిగమనింపరా ॥బాలకా॥

1. తప్పినడువకు మెన్నడేని – తల్లిదండ్రుల యానతి – తప్పిపోయిన సుతుఁడు పడిన – తిప్పలు నీ వెఱుఁగవా? ॥బాలకా॥
2. గోలచేయుచుఁ బెద్దలనుగని – మేలమాడుట తగదురా – బాలురా యెలిషాను నవ్వి – ప్రాణగొడ్డమునొందరే ॥బాలకా॥
3. పరులకెగ్గొనరింపఁబోకుము – దొరలునదినీ మీఁదనే – పరునికై హామాను నిల్పిన – కొఱఁత నతఁడే వ్రేలఁడే ॥బాలకా॥
4. కట్టఁడి కార్యంబుతుదకుఁ – బట్టి కుడుపకపోదురా – మిట్టిపడిన రాణి యెజెబె – లెట్టులీల్గెనొ తెలియదా? ॥బాలకా॥



5. వగవకుము పరధనముఁగనియది – తెగులులేని బాధరా – సుగతిగనెనె యాహబుతా – శునకముల కాహారమై? ॥బాలకా॥
6. ఆనృతంబులాడకుము దే – హాంతమైన నేమిరా? – ఆనృతము చేనని యాతన – యాలితో సహకూలఁడే ॥బాలకా॥
7. కోపమునకాస్పదమునీయఁ – గోరకుము మదినెన్నడు – కోప జ్వాలలు పెంచికయ్యిను – గోడు చెందడె హంతయై ॥బాలకా॥
8. తులువల జత గూడిమాడి – చెలిమిచేయుట తగదురా – పలువల సాంగత్యమున రెహ – బాము భంగము నొందఁడే ॥బాలకా॥
9. బాలుడా నీ తరుణ హృదయము – ప్రభున కప్పగింపరా – శీల సౌష్ఠవ మొదవునీ కా – శీస్సులును జేకూరురా ॥బాలకా॥

*–దాసరి మోజెస్*

## 529 *I want to be like Jesus*

1. శ్రీ యేసురీతిగాను
ప్రేమింపఁ గోరుదున్
నే నుండఁ గోరుదున్
కోపంబులేనివాఁడు
శాంతుండు నాయనే
నా స్వామి యొంటిగాను
ప్రార్థించునప్పుడు
ఆయన తండ్రితోను
మాట్లాడుచుండెను.

2. శ్రీ యేసురీతిగాను
నే నుండఁ గోరుదున్
దూషింబఁబడఁగాను
దీవించుచుండెను
శ్రీ యేసురీతిగాను
ప్రేమింపఁ గోరుదున్
నా చెలికాండ్ల మేలు
నేఁ గోరు చుందును

3. శ్రీ యేసురీతి గాను
నేనుండఁ గోరుదున్
నావంటి చిన్నవారిన్
ప్రేమించి పిల్చును.
శ్రీ యేసురీతిగాను
నేనిప్పు డిచ్చుటన్
నీ రీతిగాను యేసూ
న న్నుండఁ జేయుమీ

*అను : బర్నార్డ్ లూకాస్*